SmartPrep

# సెప్టెంబర్ 2019 కరెంట్ అఫైర్స్

## తెలుగులో

SmartPrep.in

# సెప్టెంబర్ 2019 కరెంట్ అఫైర్స్


| S No | అంశం | పేజి సంఖ్య |
|---|---|---|
| 1 | అంతర్జాతీయం | 3-4 |
| 2 | జాతీయం | 5-10 |
| 3 | రాష్ట్రీయం | 11-15 |
| 4 | ఆర్థిక రంగం | 16-17 |
| 5 | నియామకాలు | 18-19 |
| 6 | అవార్డులు | 20-20 |
| 7 | వార్తలో వ్యక్తులు | 21-22 |
| 8 | వార్తల్లో ప్రదేశాలు | 23-24 |
| 9 | నివేదికలు & సర్వేలు | 25-27 |
| 10 | క్రీడలు | 28-29 |
| 11 | మరణాలు | 30-30 |
| 12 | సైన్స్ అండ్ టెక్నాలజీ | 31-33 |


SmartPrep.in

# 1.అంతర్జాతీయం

** ప్రపంచంలోని వంద అత్యుత్తమ బిజినెస్ స్కూళ్ల జాబితాలో ఐఐఎం అహ్మదాబాద్ 40వ స్థానంలో నిలిచింది. (దేశంలో మొదటి స్థానం). బెంగళూరులోని ఐఐఎం 44వ స్థానంలో ఉంది. హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) 98వ స్థానాన్ని పొందింది. క్యూఎస్ గ్లోబల్ ఫుల్‌టైమ్ ఎంబీఏ ర్యాంకింగ్స్ - 2020 పేరిట ఈ జాబితాను విడుదల చేసింది.

** సౌదీ అరేబియా తొలిసారిగా సందర్శక వీసాలను జారీ చేయనుంది. 2030 నాటికి అతి పెద్ద అరబ్ ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని రాజు మహమ్మద్ బిన్ సల్మాన్ పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పర్యాటక విభాగం తెలిపింది.

** ప్రఖ్యాత టైమ్స్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 92 దేశాల్లోని 1,400 విశ్వవిద్యాలయాలను పరిశీలించి 2020 సంవత్సరానికి ర్యాంకులను ప్రకటించింది. ఈ జాబితాలో 56 భారతీయ విద్యాసంస్థలు నిలిచినప్పటికీ ఏవీ 300లోపు ర్యాంకు దక్కించుకోలేకపోయాయి. బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ సాధించిన 301- 350 ర్యాంకే భారతీయ విద్యాసంస్థలకు దక్కిన అత్యుత్తమ ర్యాంకు. భారత్ నుంచి 1000+ ర్యాంకుల్లో 56 విద్యాసంస్థలు నిలవగా అందులో తొలి 9 స్థానాలను ఐఐఎస్‌ఈ, ఐఐటీలే దక్కించుకున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్ ఐఐటీ టాప్‌లో నిలిచింది. ఈ సంస్థ భారత్‌లో 16వ స్థానంలో నిలవగా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 24వ స్థానాన్ని దక్కించుకుంది. ఈసారి భారతీయ విద్యాసంస్థల్లో తొలిస్థానంలో నిలిచిన బెంగుళూరు ఐఐఎస్‌ఈ ర్యాంకు నిరుటి కంటే పడిపోయింది. 2019లో 251-300 మధ్య ప్రపంచర్యాంకు దక్కగా ఈసారి 301-350కి చేరింది. విద్యాబోధనలో సంస్థ పనితీరు, పరిశోధన, విజ్ఞాన బదిలీ, ఇంటర్నేషనల్ ఔట్‌లుక్ ఆధారంగా ర్యాంకులు నిర్ధారించారు. వరుసగా నాలుగో ఏడాది కూడా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రపంచంలో తొలి స్థానంలో నిలిచింది.

** బ్రిటన్ పార్లమెంట్ సమావేశాలను సస్పెండ్ చేస్తూ ప్రధాని బోరిస్ జాన్సన్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమంటూ స్కాట్లాండ్‌లోని కోర్ట్ ఆఫ్ సెషన్స్ తీర్పు చెప్పింది. ఐరోపా సమాఖ్య నుంచి వైదొలగడానికి ఉద్దేశించిన బ్రెగ్జిట్ ఒప్పందానికి అక్టోబరు 31 తుది గడువు. బ్రిటన్ అదే రోజున ఈయూ నుంచి బయటికి రావాల్సి ఉంది. ఈ అంశంపై పార్లమెంట్‌లో ఇంతవరకూ ఎలాంటి ఏకాభిప్రాయం వ్యక్తం కాలేదు. ఈ నేపథ్యంలో చర్చ జరగకుండా పార్లమెంట్‌ను ఎలా సస్పెండ్ చేస్తారని ప్రతిపక్ష సభ్యులు కోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.

** ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం (యూఎన్‌హెచ్ఆర్‌సీ) 42వ సమావేశం జెనీవాలో జరిగింది. ఈ సందర్భంగా కశ్మీర్‌లో పరిస్థితులపై అంతర్జాతీయ దర్యాప్తు జరిపించాలంటూ పాకిస్థాన్ కోరింది. జమ్మూ కశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి రద్దు నిర్ణయం భారతదేశ సార్వభౌమాధికారానికి సంబంధించిన అంశమని భారత్ స్పష్టం చేసింది.

** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) జాన్ బోల్టన్‌ను పదవి నుంచి తప్పించారు. తాలిబన్ ప్రతినిధులతో క్యాంప్ డేవిడ్‌లో రహస్యంగా భేటీ కావాలన్న తన నిర్ణయాన్ని బోల్టన్ వ్యతిరేకించడంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

** బ్రిటన్‌లో ఆకస్మిక ఎన్నికలు నిర్వహించాలంటూ ప్రధాని బోరిస్ జాన్సన్ చేసిన ప్రతిపాదనను ఆ దేశ పార్లమెంట్ తిరస్కరించింది. బ్రెగ్జిట్ ఒప్పందంలో మార్పులు లేకపోతే బ్రిటన్‌కు జరిగే నష్టానికి సంబంధించిన పత్రాలను విడుదల చేయాలంటూ ప్రధాని చేసిన డిమాండ్‌ను కూడా పార్లమెంట్ తోసిపుచ్చింది. బ్రెగ్జిట్‌పై అక్టోబరు 31 లోగా ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉండగా ఇప్పటికీ ఇరు పక్షాల మధ్య ఏకాభిప్రాయం సాధ్యపడలేదు.

** నేపాల్‌కు పెట్రో ఉత్పత్తులను సరఫరా చేసే పైప్‌లైన్‌ను భారత ప్రధాని నరేంద్ర మోదీ, నేపాల్ ప్రధాని కేపీ ఓలీ వీడియో లింక్ ద్వారా ప్రారంభించారు. భారత్ నిర్మించిన తొలి అంతర్జాతీయ పైప్‌లైన్ ఇదే. 1973లో కుదిరిన ఒప్పందం ప్రకారం భారత్ ఇప్పటి వరకూ పెట్రో ఉత్పత్తులను ట్రక్కుల ద్వారా నేపాల్‌కు తరలించేది. ఇకపై బిహార్‌లోని మోతిహారి, నేపాల్‌లోని అమ్లేఖ్‌గంజ్‌ల మధ్య సుమారు 69 కి.మీ. పొడవునా ఏర్పాటు చేసిన పైప్‌లైన్ ద్వారా పెట్రో ఉత్పత్తులను సరఫరా చేయనున్నారు. ఈ మార్గం ద్వారా నేపాల్‌కు ఏటా సుమారు 20 లక్షల టన్నుల పెట్రోలియం ఉత్పత్తులు సరఫరా కానున్నాయి.

# ౽.జాతీయం

** జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించిన 370 అధికరణం రద్దును సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాలను విచారించడానికి సుప్రీంకోర్టు అయిదుగురు సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. దీనికి జస్టిస్ ఎన్.వి. రమణ నేతృత్వం వహిస్తారు. జస్టిస్ ఎస్.కె. కౌల్, జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి, జస్టిస్ బి. ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ ఈ ధర్మాసనంలో సభ్యులుగా ఉంటారు. ఈ కేసుల విచారణను రాజ్యాంగ ధర్మాసనానికి అప్పగించనున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ ఆగస్టు ౨8న ప్రకటించారు.

** ౨018 గణాంకాల ప్రకారం దేశం మొత్తం మీద అత్యధిక క్షయ కేసులు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో (౨0 శాతం) నమోదయ్యాయి. తెలంగాణ రెండోస్థానంలో (10 శాతం) ఉంది. హైదరాబాద్ జిల్లాలో అధికంగా 10,84౯ క్షయ కేసులు నమోదయ్యాయి. కేంద్ర ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ 'క్షయ భారత్ - ౨01౯' పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా మొత్తం ౨1.5 లక్షల కేసులు నమోదయ్యాయి.

** దేశంలోని పౌరులందరికీ ఉమ్మడి పౌర స్మృతిని రూపొందించాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఎన్నోసార్లు ఈ విషయం గురించి స్పష్టం చేసినా, ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలూ జరగలేదని ఆక్షేపించింది. ఈ విషయంలో గోవా అద్భుత ఉదాహరణగా ఉందని పేర్కొంది. అక్కడ కొన్ని పరిమిత హక్కుల పరిరక్షణ మినహా మతాలకు అతీతంగా అందరికీ ఉమ్మడి పౌరస్మృతి ఉందని వివరించింది. "దేశంలోని ప్రజలందరికీ ఉమ్మడి పౌర స్మృతి ఫలితాలు దక్కేలా చూసేందుకు రాజ్యాంగంలోని 44వ అధికరణ ద్వారా రాజ్యాంగ నిర్మాతలు ఆశించినా ఇప్పటివరకూ ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదు. హిందూ చట్టాలను 1956లో క్రోడీకరించినప్పటికీ పౌరులందరికీ వర్తించేలా ఉమ్మడి పౌర స్మృతిని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరగలేదు" అని జస్టిస్ దీపక్ గుప్తా, జస్టిస్ అనిరుద్ధా బోస్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. గోవా గతంలో పోర్చుగీసు వలసరాజ్యంగా ఉంది. అందువల్ల అక్కడ పోర్చుగీసు చట్టాలు అమలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర మూలాలున్న వ్యక్తికి గోవా వెలుపల ఉన్న ఆస్తుల వారసత్వం విషయంలో పోర్చుగీసు చట్టాలు వర్తిస్తాయా లేక వారసత్వ చట్టం వర్తిస్తుందా అన్న మీమాంసపై ధర్మాసనం పరిశీలన జరుపుతూ తాజా వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో పోర్చుగీసు పౌర స్మృతి-1867 మాత్రమే వర్తిస్తుందని తీర్పు చెప్పింది. దీనిపై భారత పార్లమెంటు ఒక చట్టాన్ని రూపొందించినందువల్లే పోర్చుగీసు పౌర స్మృతి గోవాలో అమలవుతోందని పేర్కొంది.

** అంతర్జాతీయ స్థాయిలో, కఠిన మార్గదర్శకాలకు అనుగుణంగా భారత ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) రూపొందించిన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు సైన్యానికి అందుబాటులోకి వస్తున్నాయి. వందకు పైగా దేశాల్లో ఆదరణ పొందిన ఈ కవచాలు అధునాతన

తూటాల నుంచి మన సైనికులను రక్షించనున్నాయి. అమెరికా, బ్రిటన్, జర్మనీ తర్వాత తూటా రక్షణ కవచాలకు సంబంధించి స్వీయ జాతీయ ప్రమాణాలను కలిగిన దేశంగా భారత్ అవతరించింది. దేశ రక్షణ బలగాల కోసం 1.86 లక్షల జాకెట్లు సరఫరా అయ్యాయి. ఏకే-47 తుపాకీ నుంచి సెకనుకు 700 మీటర్ల వేగంతో దూసుకొచ్చే హార్డ్‌స్టీల్ కోర్ తూటాల నుంచి కూడా ఈ కవచాలు రక్షణ కల్పిస్తాయి. 360 డిగ్రీల్లో ఎక్కడి నుంచి తూటా దూసుకొచ్చినా సైనికుడికి ఏమీకాదు.

** కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ దేశ రెండో అత్యున్నత పౌరపురస్కారం పద్మ విభూషణ్‌కు ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్ మేరీకోమ్ పేరును సిఫారసు చేసింది. ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన తెలుగు షట్లర్ పి.వి. సింధును పద్మభూషణ్‌కు నామినేట్ చేసింది. మేరీకోమ్‌కు 2006లో పద్మశ్రీ, 2013లో పద్మభూషణ్ ప్రకటించారు. సింధు 2015లో పద్మశ్రీ అవార్డు అందుకుంది. ఆమె పేరును 2017లోనే పద్మభూషణ్‌కు సిఫారసు చేసినా, తుది జాబితాలో స్థానం లభించలేదు. తాజాగా ఆర్చర్ తరుణ్‌దీప్ రాయ్, హాకీ ఒలింపియన్ గణేశ్, మరో ఏడుగురు క్రీడాకారిణుల పేర్లను పద్మశ్రీకి నామినేట్ చేశారు. రెజ్లర్ వినేశ్ ఫోగట్, మనికా బాత్రా (టీటీ), క్రికెటర్ హర్మన్‌ప్రీత్‌కౌర్, జాతీయ మహిళా హాకీ జట్టు కెప్టెన్ రాణీ రాంపాల్, మాజీ షూటర్ సుమ షిరుర్, పర్వతారోహక సోదరీమణులు తషి, నుంగ్షీ మాలిక్‌ల పేర్లను పద్మశ్రీకి సిఫారసు చేసింది. ఈ జాబితాకు క్రీడల శాఖా మంత్రి కిరణ్ రిజిజు, అవార్డుల కమిటీ ఆమోదం తెలపాల్సి ఉంది. 2020 గణతంత్ర దినోత్సవం రోజు పద్మ అవార్డు విజేతల పేర్లను ప్రకటిస్తారు.

** కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ స్మారకార్థం న్యూదిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా మైదానం పేరును అధికారికంగా అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంగా మార్చారు. ఈ సందర్భంగా దిల్లీ క్రికెట్ సంఘం (డీడీసీఏ) ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ నామకరణ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. అరుణ్ జైట్లీ డీడీసీఏ అధ్యక్షుడిగా 14 ఏళ్లపాటు పని చేశారు. బీసీసీఐ ఉపాధ్యక్షుడిగానూ ఆయన వ్యవహరించారు. స్టేడియంలోని ఒక స్టాండ్‌కు భారత జట్టు సారథి విరాట్ కోహ్లీ పేరు పెట్టారు.

** ఝార్ఖండ్‌లో రూ. 465 కోట్లతో నిర్మించిన నూతన అసెంబ్లీ భవనాన్ని, మల్టీ మోడల్ కార్గో టెర్మినల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. దుకాణదారుల కోసం ప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్ ధన్ యోజన, స్వయం ఉపాధిదారుల కోసం స్వరోజ్‌గార్ పింఛన్ పథకాలను ఈ సందర్భంగా ఆయన ఆరంభించారు.

** ఉత్తర్ ప్రదేశ్‌లోని మథురలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం (నేషనల్ ఏనిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం - ఎన్ఏడీసీపీ) సహా పలు రైతు సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. జంతువుల రక్షణ కోసం ప్రవేశపెడుతున్న ఈ కొత్త పథకంలో భాగంగా అయిదేళ్లలో 50 కోట్ల జంతువులకు (ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, పందులు) వ్యాక్సినేషన్ చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ పథకానికి సుమారు 12,652 కోట్లు ఖర్చవుతుందని అంచనా. పశువుల కాళ్లకు, నోటికి వచ్చే బ్రూసెల్లోసిస్ అనే వ్యాధి రాకుండా ఉండేందుకు ఈ ప్రోగ్రామ్‌ను అమలు చేయనున్నారు. ఈ పథకానికి అయ్యే ఖర్చును పూర్తిగా కేంద్రమే భరించనుంది. నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ ప్రోగ్రామ్‌ను (ఎన్ఏఐపీ) కూడా ప్రధాని ప్రారంభించారు.

** మతాంతర, కులాంతర వివాహాలకు తాము వ్యతిరేకం కాదని, ఇలాంటి వైవాహిక బంధాలు సామ్యవాదం పరిఢవిల్లడానికి తోడ్పడతాయని సుప్రీంకోర్టు పేర్కొంది. హిందూ - ముస్లింలు చట్ట ప్రకారం పెళ్లి చేసుకుంటే సమస్యేముందని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కుమార్తె మతాంతర వివాహం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఒక తండ్రి దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

** హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయమంత్రి జి.కిషన్‌రెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.

** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హాజీపూర్‌కి చెందిన గడ్డం మోహన్‌రావు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని స్వీకరించారు. అసోంలోని డిబ్రూగఢ్‌లో జరిగిన కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర కంబార ఆయనకు అవార్డు ప్రదానం చేశారు. చిందుల జీవన సంస్కృతి, సంప్రదాయాలు ఇతివృత్తంగా మోహన్‌రావు రాసిన 'కొంగవాలు కత్తి' అనే నవలకు ఈ పురస్కారం దక్కింది. అవార్డు కింద రూ. 50 వేల నగదు, జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేశారు.

** రానున్న అయిదేళ్లలో మౌలిక వసతులు కల్పించడానికి రూ.100 లక్షల కోట్లు ఖర్చు చేయాలని సంకల్పించిన కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాజెక్ట్ ఎప్పుడు చేపట్టాలనే ప్రాధాన్య క్రమాన్ని నిర్ధారించడానికి కార్యదళాన్ని ఏర్పాటు చేసింది. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాయకత్వం వహిస్తారు. ఈ దళంలో నీతి ఆయోగ్ సీఈఓ, ఆర్థిక శాఖ వ్యయ కార్యదర్శి లేదా అతని నామినీ, మౌలిక వసతుల కల్పనతో సంబంధం ఉన్న వివిధ శాఖల కార్యదర్శులు, ఆర్థిక శాఖలో పెట్టుబడుల విభాగం అదనపు కార్యదర్శి, మౌలిక వసతుల విధానం, ఆర్థిక విభాగం సంయుక్త కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. రూ.100 కోట్లకు మించి పెట్టుబడి పెట్టే ప్రాజెక్టుల

ప్రాధాన్యతా క్రమాన్ని ఇది నిర్ధారిస్తుంది. ఈ కార్యదళం 2019-20లో చేపట్టాల్సిన ప్రాజెక్టులకు సంబంధించిన నివేదికను అక్టోబరు 31కల్లా సమర్పిస్తుంది. 2021-25 మధ్య కాలంలో చేపట్టాల్సిన ప్రాజెక్టుల గురించి డిసెంబరు 31కల్లా నివేదిక అందిస్తుంది.

** 2022లో జరపనున్న మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), భారత వాయుసేన (ఐఏఎఫ్) సంయుక్తంగా ఐఏఎఫ్‌కు చెందిన 10 మంది పైలట్లను ఎంపిక చేశాయి. వీరికి ఇస్రో ఆధ్వర్యంలో కొనసాగుతున్న హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌లో శిక్షణ ఇస్తారు. వీరిలో ఇద్దరు లేదా ముగ్గురు తుది ఎంపికకు అర్హత సాధిస్తారు. జీఎస్ఎల్‌వీ-ఎంకే-3 ద్వారా ఒక ప్రత్యేక వ్యోమనౌక (క్యాప్సుల్)లో వీరిని అంతరిక్షానికి పంపుతారు.

** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు న్యూదిల్లీలో పురస్కారాలను ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు సురేష్‌కుమార్, తెలంగాణలోని మేడ్చల్ జిల్లా జీడిమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల అధ్యాపకురాలు బెండి ఆశారాణి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్నారు.

** జైష్ - ఏ - మహ్మద్ అధినేత మసూద్ అజహర్, లష్కర్-ఎ-తయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ మహమ్మద్ సయీద్, ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి జకీ-ఉర్-రెహ్మాన్ లఖ్వీ, ఉగ్రవాద కార్యకలాపాలకు ఆర్థిక సాయం అందిస్తున్న మాఫియా లీడర్ దావూద్ ఇబ్రహీంలు ఉగ్రవాదులుగా భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. 'చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) - 1967' కింద ఇప్పటి వరకూ సంస్థలను మాత్రమే ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించే అవకాశం ఉండేది. ఆగస్టులో దీనికి పలు సవరణలు చేస్తూ పార్లమెంట్ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. దీంతో ఈ నలుగురిని ఉగ్రవాదులుగా ప్రకటించారు.

** దేశ జనాభా 128.85 కోట్లకు చేరింది. ఏడాది వ్యవధిలో మన జనాభా 1.45 కోట్లు పెరిగింది. దేశవ్యాప్తంగా జనన, మరణాల నమోదు ఆధారంగా జాతీయ జనాభా లెక్కల శాఖ తాజాగా 2017కి సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది.

» ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అత్యధికంగా 22.26 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉంది. 6.56 లక్షల జనాభాతో సిక్కిం చివరి స్థానంలో నిలిచింది.

» ఆంధ్రప్రదేశ్ 5.23 కోట్ల జనాభాతో పదోస్థానంలో, తెలంగాణ 3.69 కోట్ల జనాభాతో పన్నెండో స్థానంలో నిలిచాయి.

» ఏపీలో నమోదైన జననాల్లో తూర్పుగోదావరి, కర్నూలు వరసగా ఒకటి, రెండు స్థానాల్లో ఉండగా మరణాల్లో గుంటూరు, తూర్పుగోదావరి వరసగా ముందున్నాయి.

» తెలంగాణలో జిల్లాల వారీగా చూస్తే జనన, మరణాల్లో హైదరాబాద్ రెవెన్యూ జిల్లాకే అగ్రస్థానంలో దక్కింది. రాష్ట్రంలో 10 వేలకు పైగా మరణాలున్న జిల్లాలు రెండు - ఒకటి హైదరాబాద్ మరొకటి వరంగల్ అర్బన్.

» మొత్తం 2.60 కోట్ల జననాల్లో 83.3 శాతం జననాలు ఆస్పత్రిలో జరిగాయి. ఎలాంటి శిక్షణ లేని ఇంటి మనుషులే కాన్పు చేసిన జననాల శాతం 3.9.

** వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ బి.ఎస్. ధనోవా 8 అపాచీ పోరాట హెలికాప్టర్లను లాంఛనంగా భారత వైమానిక దళంలో ప్రవేశపెట్టారు. సోవియట్ కాలం నాటి పాత ఎంఐ-35 హెలికాప్టర్ల స్థానంలో వీటిని మోహరిస్తారు. భారత సైన్యం కోసం విడిగా మరో ఆరు అపాచీలకు 2017లో రూ.4,168 కోట్లతో రక్షణ శాఖ ఆర్డరు ఇచ్చింది. సైన్యంలో పోరాట హెలికాప్టర్లను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. ఈ హెలికాప్టర్లు 1991 గల్ఫ్ యుద్ధంలో తొలిసారి పాల్గొన్నాయి. అఫ్గనిస్థాన్, ఇరాక్ యుద్ధాల్లో సత్తా చాటాయి.

» వాయుసేనలో కొత్తగా ప్రవేశపెట్టిన పోరాట హెలికాప్టర్ పేరు: ఏహెచ్ - 64 ఈ(ఐ) అపాచీ గార్డియన్. అమెరికాకు చెందిన బోయింగ్ సంస్థ వీటిని తయారు చేస్తుంది. 1984లో మొదటి అపాచీని ఉత్పత్తి చేశారు. ఇప్పటి వరకు 2200 హెలికాప్టర్లు తయారు చేశారు. 16 దేశాలు వీటి సేవలను ఉపయోగించుకుంటున్నాయి. మన దేశం 22 హెలికాప్టర్లకు ఆర్డర్ ఇచ్చింది. వీటి ధర 150 కోట్ల డాలర్లు. మిగతావి 2020 మార్చిలోపు అందజేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. వీటిని పంజాబ్‌లోని పఠాన్‌కోట్ వైమానిక స్థావరంలో మోహరించనున్నారు.

** మద్రాస్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తహిల్ రమణి మేఘాలయ హైకోర్ట్ సీజేగా బదిలీ అయ్యారు. మద్రాస్ హైకోర్ట్ సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ మణికుమార్ కేరళ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

** తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, కేరళ, రాజస్థాన్‌లకు కేంద్రం కొత్త గవర్నర్లను నియమించింది. తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై సౌందరరాజన్ నియమితులయ్యారు. 1961లో తమిళనాడులోని కన్యాకుమారి జిల్లా నాగర్‌కోవిల్‌లో ఆమె జన్మించారు. తండ్రి కుమరి అనంతన్ కాంగ్రెస్ నేత. వృత్తిరీత్యా వైద్యురాలైన తమిళిసై సౌందరరాజన్ తెలంగాణకు తొలి మహిళా గవర్నర్.

» తెలంగాణకు చెందిన భాజపా సీనియర్ నేత బండారు దత్తాత్రేయ హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన ఈ రాష్ట్రానికి 20వ గవర్నర్.

» హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న కల్‌రాజ్ మిశ్ర రాజస్థాన్‌కు (22వ గవర్నర్) బదిలీ అయ్యారు. ఈయన ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందినవారు. 1941లో జన్మించారు. యూపీ అసెంబ్లీ, లోక్‌సభ, రాజ్యసభలకు ప్రాతినిధ్యం వహించిన మిశ్ర మోదీ తొలి మంత్రివర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేశారు.

» మహారాష్ట్ర గవర్నర్‌గా భగత్‌సింగ్ కోషియారి నియమితులయ్యారు. ఈయన ఉత్తరాఖండ్‌లోని భాగేశ్వర్ జిల్లాలో 1942లో జన్మించారు. ఉత్తర్‌ప్రదేశ్ విధానసభకు పలుసార్లు ఎన్నికైన భగత్‌సింగ్ ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పాటయ్యాక రెండో ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. ప్రస్తుతం మహారాష్ట్రకు 22వ గవర్నర్‌గా నియమితులయ్యారు.

» కేరళ గవర్నర్‌గా ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌ను నియమిస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆరిఫ్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో 1951లో జన్మించారు.1980లో కాంగ్రెస్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలో పని చేశారు. షాబానో కేసు విషయంలో రాజీవ్‌తో విభేదించి, మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత జనతాదళ్‌లో చేరి, వీపీసింగ్ మంత్రివర్గంలో పౌర, విమానయాన శాఖ మంత్రిగా పని చేశారు. 1998లో బీఎస్పీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2007లో భాజపాకు రాజీనామా చేసినా వేరే పార్టీలో చేరలేదు.

# 3.రాష్ట్రీయం

**రాష్ట్రీయం (తెలంగాణ)**

** తెలంగాణ శాసనమండలి ఛైర్మన్‌గా గుత్తా సుఖేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పదవికి ఆయన ఒక్కరే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైందని డిప్యూటీ స్పీకర్ నేతి విద్యాసాగర్ ప్రకటించారు.

** తెలంగాణలోని చాలా పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 1878 పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేదని కేంద్ర మానవ వనరుల శాఖలోని పాఠశాల విద్యా విభాగం అధికారులు నిర్వహించిన సమీక్షలో గుర్తించారు. 32 శాతం ప్రాథమికోన్నత పాఠశాలల్లో 3 సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరని, 8 శాతం ఉన్నత పాఠశాలల్లో 4 సబ్జెక్టులకు టీచర్లు లేరని తేల్చారు. కస్తూర్బా పాఠశాలల్లో 7,675 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

** ప్రభుత పాఠశాలల విద్యార్థుల కోసం పాఠశాల విద్యాశాఖ ఈ-మ్యాగజైన్ (ఎడ్యుష్యూర్)ను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితారెడ్డి హైదరాబాద్‌లో ఈ ఆన్‌లైన్ మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు. విద్యార్థుల విజయగాథలు, పాఠ్యాంశ బోధన, అభ్యసన కార్యక్రమాలపై ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను ఇందులో ప్రస్తావిస్తారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆన్‌లైన్ ఎడిషన్లను ప్రదర్శించనున్నారు.

**రాష్ట్రీయం (తెలంగాణ)**

** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు 2019-20కి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ వ్యయం: రూ.1,46,492.3 కోట్లు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.1,11,055 కోట్లు కాగా మూలధన వ్యయం రూ.17,274.67 కోట్లుగా ఉంది. రూ.2,044.08 కోట్లను బడ్జెట్ అంచనాల్లో మిగులుగా చూపించారు.

** ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు (ఐపీపీబీ) తొలి వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ సిబ్బంది అవార్డులు అందుకున్నారు. దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ వీటిని అందజేశారు. 'కౌన్ బనేగా బాహుబలి', 'ఆజ్ కా బాద్‌షా', 'సాక్షం గ్రామ్' అనే మూడు విభాగాల్లో తెలంగాణకు 12 అవార్డులు దక్కాయి.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

** ఏపీఎస్ఆర్టీసీకి రూ.728.34 కోట్లు విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణాశాఖ ఉత్తర్వులిచ్చింది. రుణాల కింద రూ.550 కోట్లు, బస్సుల్లో వివిధ వర్గాలకు ఇచ్చే రాయితీలకు సంబంధించి రీఇంబర్స్‌మెంట్ కింద రూ.178.34 కోట్లు విడుదల చేసింది.

** ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు (ఐపీపీబీ) తొలి వార్షికోత్సవం సందర్భంగా పలు విభాగాల్లో ఏపీకి అవార్డులు దక్కాయి. దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో పోస్టల్ బ్యాంకును ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో విశేషంగా కృషి చేసిన వారికి కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ అవార్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌కు మూడు విభాగాల్లో 14 అవార్డులు దక్కాయి. చిన్న మొత్తాల పొదుపు, ఉపాధి హామీ కూలీల వేతనాలు, భరోసా పింఛన్లు తదితర సేవలు అందించడానికి ఐపీపీబీలో ఖాతాలు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధిక ఖాతాలు తెరిపించిన వారికి ఆజ్‌కా బాద్‌షా, ఖాతాలను ఎక్కువగా పథకాలతో జత చేసిన వారికి కౌన్ బనేగా బాహుబలి, గ్రామం మొత్తం ఖాతాలు తెరిపించిన వారికి సాక్షం గ్రామ్ పురస్కారాలు అందజేశారు.

**రాష్ట్రీయం (తెలంగాణ)**

** తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా తమిళిసై సౌందరరాజన్‌తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్ హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించారు. ఆమె రాష్ట్రానికి తొలి మహిళా గవర్నర్. తెలంగాణ ఏర్పాటయ్యాక ఈ పదవి చేపట్టిన రెండో వ్యక్తిగానూ నిలిచారు.

** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గత అయిదు నెలల్లో (ఏప్రిల్-ఆగస్టు) బ్యాంకులు రైతులకు రూ.14,137 కోట్ల రుణాలు ఇచ్చినట్లు వ్యవసాయ శాఖ తాజాగా వెల్లడించింది.

** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తన మంత్రివర్గంలో మరో ఆరుగురికి చోటు కల్పించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తొమ్మిది నెలలకు మంత్రివర్గం పూర్తిస్థాయిలో కొలువుతీరినట్లైంది. మొత్తం 18మందికి అవకాశం ఉండగా తొలుత 12 మందితో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా ఇద్దరు మహిళలకు ఈసారి క్యాబినెట్‌లో స్థానం దక్కింది. తాజాగా మంత్రివర్గంలో చేరినవారు: తన్నీరు హరీశ్‌రావు, కల్వకుంట్ల తారక రామారావు, పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, గంగుల కమలాకర్, సత్యవతి రాఠోడ్.

**తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం**

★ ముఖ్యమంత్రి కేసీఆర్: నీటిపారుదల, రెవెన్యూ, సాధారణ పరిపాలన, ప్రణాళిక, గనులు, శాంతి భద్రతలు

★ మహమూద్ అలీ: హోం

★ కల్వకుంట్ల తారక రామారావు - ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధి

★ తన్నీరు హరీశ్‌రావు - ఆర్థికశాఖ

★ అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి: అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక, దేవాదాయ, న్యాయ

★ తలసాని శ్రీనివాస యాదవ్: పశు సంవర్థకం, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, సినిమాటోగ్రఫీ

★ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి: విద్యుత్

★ ఈటల రాజేందర్: వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం

★ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి: వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్

★ కొప్పుల ఈశ్వర్: షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనారిటీ, వికలాంగుల, వృద్ధుల సంక్షేమం

★ ఎర్రబెల్లి దయాకర్‌రావు: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా

★ వి. శ్రీనివాస్‌గౌడ్: ఆబ్కారీ, క్రీడలు, యువజన సేవలు, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు

★ వేముల ప్రశాంత్‌రెడ్డి: రోడ్లు, భవనాలు, శాసనసభ వ్యవహారాలు, గృహనిర్మాణం

★ చామకూర మల్లారెడ్డి: కార్మిక ఉపాధి, కర్మాగారాలు, ఉపాధి కల్పన

★ పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి - విద్యా శాఖ

★ గంగుల కమలాకర్ - బీసీ సంక్షేమం, పౌరసరఫరాలు

★ సత్యవతి రాథోడ్ - గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ

★ పువ్వాడ అజయ్ కుమార్ - రవాణా శాఖ

**రాష్ట్రీయం (ఏపీ)**

** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాణ్యమైన బియ్యం పంపిణీని శ్రీకాకుళం జిల్లా పలాసలో ప్రారంభించారు. ఉద్దానం మంచినీటి పథకం, కిడ్నీ పరిశోధన కేంద్రం, 200 పడకల సూపర్ స్పెషాలిటీ కిడ్నీ ఆసుపత్రి, మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు.

** జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు స్వచ్ఛ మహోత్సవ్ పురస్కారాలు లభించాయి. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఈ అవార్డులను ప్రదానం చేశారు.

** కడప జిల్లా వేముల మండలం ఎం.తుమ్మలపల్లెలోని యురేనియం శుద్ధి కర్మాగారం నుంచి వెలువడే వ్యర్థాల వల్ల చోటుచేసుకుంటున్న పరిణామాలపై అధ్యయనం చేయడానికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిపుణుల కమిటీని నియమించింది. సెప్టెంబరు 9, 10 తేదీల్లో కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, 11న నివేదిక సమర్పించనుంది.

రాష్ట్రీయం (టీఎస్)

** దేశవాళీ ఆవుల పెంపకం, సంరక్షణకు కేంద్రం గోకుల్ గ్రామ్ పథకం కింద తెలంగాణకు రూ.5.37 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో 'గోకుల్ గ్రామ్' ఏర్పాటు చేసి, దేశవాళీ జాతులకు చెందిన 500 ఆవులను పెంచనున్నారు.

**రాష్ట్రీయం (ఏపీ)**

** స్వచ్ఛ్ మహోత్సవ్ తొలి పురస్కారం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దక్కింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు - పరిశుభ్రత పథకం కింద కేంద్ర తాగునీరు, పారిశుద్ధ్యం (జల్‌శక్తి) దేశవ్యాప్తంగా 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపిక చేయగా వేల్పూరు పీహెచ్‌సీ ప్రథమ స్థానంలో నిలిచింది.

**రాష్ట్రీయం (ఏపీ)**

** ఏపీ ప్రభుత్వం ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి, వారి ఉద్యోగ విరమణ వయసును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం ఆర్టీసీ విలీనంపై ఆంజనేయరెడ్డి కమిటీ చేసిన సిఫారసులను యథాతథంగా ఆమోదించింది.

» మావోయిస్టులపై 2005 నుంచి రాష్ట్రంలో కొనసాగుతున్న నిషేధాన్ని మరో ఏడాదిపాటు పొడిగిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.

» సొంతంగా పాసింజర్ ఆటోలు/ కార్లు నడుపుకునేవారికి ఏటా రూ.10 వేలు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనివల్ల 3.97 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అంచనా.

» పెంచిన వైఎస్ఆర్ పెళ్లి కానుకను శ్రీరామనవమి నుంచి అందించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ఈ పథకం కింద సుమారు 96,397 మంది లబ్ధిదారులు ఉన్నారు.

**రాష్ట్రీయం (టీఎస్)**

** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రమాణాలు, పరిశుభ్రత విషయంలో తెలంగాణ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్యూఏఎస్) ఈ ఆసుపత్రుల జాబితాను విడుదల చేసింది.

SmartPrep.in

# 4.ఆర్థిక రంగం

** భారత జీడీపీ వృద్ధి అంచనాల కంటే బలహీనంగా ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అభిప్రాయపడింది. 2019, 2020ల్లో భారత వృద్ధి మందగిస్తుందని గత జులైలో ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఈ రెండేళ్లకు వృద్ధి రేటును 0.3 శాతం కోత వేసి వరుసగా 7 శాతం, 7.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతుందని, చైనా కంటే చాలా ముందంజలో ఉన్నట్లు వెల్లడించింది.

** ఏడాది క్రితంతో పోలిస్తే ఈ ఆగస్టులో భారత ఎగుమతులు 6.05% తగ్గి 26.13 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.83 లక్షల కోట్ల)కు చేరాయి. దిగుమతులు 13.45% తగ్గి 39.58 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2.77 లక్షల కోట్ల)కు పరిమితమయ్యాయి. ఫలితంగా వాణిజ్య లోటు 13.45 బి.డాలర్లుగా నమోదైంది. 2016 ఆగస్టులో దిగుమతులు 14 శాతం క్షీణించాక, ఈ స్థాయిలో తగ్గడం ఇదే మొదటిసారి. వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం మొత్తం 30 కీలక రంగాల్లో 22 ప్రతికూల వృద్ధి నమోదు చేశాయి.

** భారత్ నుంచి ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్ - జూన్) ఔషధ ఎగుమతులు ఆకర్షణీయంగా నమోదయ్యాయి. ఈ మూడు నెలల్లో 5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.35,500 కోట్లు) విలువైన ఔషధాలు ఎగుమతి చేసినట్లు ఫార్మాగ్జిల్ (ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్) డైరెక్టర్ జనరల్ ఉదయ భాస్కర్ తెలిపారు. ఆసియా దేశాలను మినహాయించి మిగిలిన అన్ని దేశాలకు జరిగిన ఎగుమతుల్లో వృద్ధి లభించినట్లు ఆయన వెల్లడించారు.

** ఆదాయపు పన్ను చెల్లింపుదార్ల కోసం ప్రతిష్ఠాత్మక ఈ-అసెస్‌మెంట్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీన్నే ఫేస్‌లెస్ లేదా నేమ్‌లెస్ అసెస్‌మెంట్‌గానూ పిలుస్తున్నారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ గెజిట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసింది. ఈ పథకం కింద జాతీయ ఇ-అసెస్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. పన్ను మదింపు విషయంలో సమస్యలు గుర్తిస్తే, అలాంటి పన్ను చెల్లింపుదార్లకు ఈ కేంద్రం నుంచి నోటీసులు అందుతాయి. 15 రోజుల్లోగా వారి నుంచి స్పందన అందుకున్నాక, ఆటోమేటిక్ వ్యవస్థ ద్వారా ఆ కేసును అసెసింగ్ అధికారికి అప్పగిస్తారు. ఈ కొత్త విధానం అక్టోబరు 8న ప్రారంభమవుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

** ఐడీబీఐ బ్యాంకుకు రూ.9,300 కోట్ల మూలధన సాయం చేయడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ వెల్లడించారు. ఈ మూలధన సాయంలో ఎల్ఐసీ 51 శాతం (రూ.4,743 కోట్లు) నిధులను సమకూర్చనుంది. మిగతా 49 శాతం (రూ.4557 కోట్లు) నిధులను ప్రభుత్వం అందజేస్తుంది. 2019

జనవరిలో ప్రభుత్వం ఐడీబీఐ బ్యాంక్‌లో తనకున్న 86 శాతం వాటాను 46.46 శాతానికి పరిమితం చేసుకుంది. ఎల్ఐసీ తన వాటాను 51 శాతానికి పెంచుకుని, బ్యాంకులో నియంత్రణ వాటాను చేజిక్కించుకుంది.

** వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వసూళ్లు ఆగస్టులో తగ్గి, రూ.98,202 కోట్లకు పరిమితమయ్యాయని ఆర్థిక శాఖ వెల్లడించింది. జులైలో రూ.1.02 లక్షల కోట్లు వసులయ్యాయి.

SmartPrep.in

## 5.నియామకాలు

** సౌదీ అరేబియాలో భారత దౌత్యవేత్తగా 2017 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి హమ్నా మరియం నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె పారిస్‌లో పని చేస్తున్నారు. హమ్నా మాజీ ఐపీఎస్ అధికారి ఏకే ఖాన్ కోడలు.

** ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ ఛైర్మన్‌గా ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎ.శంకరనారాయణ నియమితులయ్యారు. ఆయన మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

** ఆంధ్రప్రదేశ్‌లో రూ.100 కోట్లు దాటిన టెండర్ల న్యాయ పరిశీలన బాధ్యతలను తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకరరావుకు ప్రభుత్వం అప్పగించింది. ఆయన మూడేళ్లపాటు ఈ బాధ్యతలను నిర్వర్తిస్తారు.

** ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా ఉమ్మడి ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి నియమితులయ్యారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దీనికి ఆమోదం తెలిపారు. లక్ష్మణ్‌రెడ్డి అయిదేళ్లపాటు సేవలు అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల లోకాయుక్త చట్టాన్ని సవరిస్తూ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి లేదా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తిని లోకాయుక్తగా నియమించేందుకు వీలు కల్పించింది. కడప జిల్లా సింహాద్రిపురం మండలం పైడిపాలెంలో 1945 ఏప్రిల్ 18న ఒక వ్యవసాయ కుటుంబంలో లక్ష్మణరెడ్డి జన్మించారు. జస్టిస్ లక్ష్మణరెడ్డి ఏపీ హైకోర్టు జడ్జిగా పదవీ విరమణ పొందారు. సామాజిక అంశాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఉపముఖ్యమంత్రులు, మంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులపై వచ్చే ఫిర్యాదులను లోకాయుక్త విచారించవచ్చు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చీఫ్‌విప్, ప్రజావ్యవహారాలతో ముడిపడిన అంశాలపై ప్రభుత్వం నియమించే అధికారులు, సర్పంచి, ఉపసర్పంచి, మేయర్, డిప్యూటీ మేయర్, ఎంపీపీ తదితరులపై అందే ఫిర్యాదులను విచారించవచ్చు.

** గుజరాత్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ విక్రమ్‌నాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. విక్రమ్‌నాథ్ ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టులో జడ్జిగా పని చేస్తున్నారు. ఆయన్ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని 2019 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేయగా, కేంద్రం ఆ పేరును తిప్పి పంపింది. దీంతో జస్టిస్ విక్రమ్‌నాథ్‌ను గుజరాత్‌కు సిఫారసు చేస్తూ కొలీజియం ఆగస్టు 22న తీర్మానించింది. దీనికి కేంద్రం ఆమోదం తెలిపింది.

** ప్రపంచ ఎన్నికల సంస్థల సంఘం (ఏడబ్ల్యూఈబీ) అధ్యక్షుడిగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) సునీల్ అరోడా నియమితులయ్యారు. బెంగళూరులో నిర్వహిస్తున్న ఏడబ్ల్యూఈబీ నాలుగో సర్వసభ్య సమావేశంలో సమాఖ్య మాజీ అధ్యక్షుడు అయాన్ మింకు రాడులెస్కు (రొమేనియా) నుంచి సునీల్ అరోడా ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. 2021 వరకు ఆయన పదవిలో కొనసాగుతారు.

SmartPrep.in

# 6.అవార్డులు

** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ కేసును దర్యాప్తు చేసిన మహిళా పోలీస్ అధికారిణి ఛాయాశర్మతోపాటు వివిధ దేశాలకు చెందిన మరో ఆరుగురికి ఆసియా సొసైటీ గేమ్ ఛేంజర్ పురస్కారం ప్రకటించారు. అమెరికాకు చెందిన ఆసియా సొసైటీ ఆసియాలో విభిన్న రంగాల్లో స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహిళలను ఈ పురస్కారంతో సత్కరిస్తోంది. 2014 నుంచి ఈ అవార్డులను ప్రకటిస్తుండగా, తొలిసారిగా ఈ ఏడాది విజేతలంతా మహిళలే (ఏడుగురు) కావడం విశేషం. అక్టోబరు 24న న్యూయార్క్‌లో జరిగే కార్యక్రమంలో వీరికి అవార్డులు ప్రదానం చేయనున్నారు.

** బ్రిటన్ ప్రభుత్వం ఇంగ్లండ్ క్రికెట్ దిగ్గజాలైన జెఫ్రీ బాయ్‌కాట్ (78), ఆండ్రూ స్ట్రాస్ (42) లకు ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ పురస్కారాన్ని ప్రకటించింది. ఇంగ్లండ్ క్రికెట్‌కు వారు అందించిన సేవలకు వీరిద్దరికీ మాజీ ప్రధాని థెరెసా మే ఈ 'సర్' బిరుదును అందించనున్నారు. నైట్‌హుడ్ పురస్కారాన్ని అందుకున్నవారు తమ పేరుకు ముందు 'సర్'ను పెట్టుకోవచ్చు.

** బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ప్రధాని నరేంద్ర మోదీకి గ్లోబల్ గోల్‌కీపర్ పురస్కారం - 2019ని ప్రకటించింది. సెప్టెంబరు 24న న్యూయార్క్‌లో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ అమలులో మోదీ చిత్తశుద్ధి, కార్యదక్షతకు గుర్తింపుగా ఈ అవార్డును ఆయనకు ప్రకటించారు. సెప్టెంబరు 25న బ్లూమ్‌బర్గ్ గ్లోబల్ బిజినెస్ ఫోరం సదస్సులో ప్రపంచ నాయకులు, కార్పొరేట్ రంగ అధిపతులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.

## 7.వార్తల్లో వ్యక్తులు

** తెలంగాణ గవర్నర్‌గా సెప్టెంబరు 8న ప్రమాణం చేసిన తమిళిసై సౌందరరాజన్ (58 ఏళ్లు) దేశంలోనే అత్యంత పిన్న వయస్కురాలైన గవర్నర్‌గా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ (85) దేశంలోనే పెద్ద వయస్కుడైన గవర్నర్‌గా ఉన్నారు.

** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్లోరిడా స్టేట్ డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తి పదవికి భారత సంతతికి చెందిన అనురాగ్ సింఘాల్ పేరును ప్రతిపాదించారు. ఫ్లోరిడాలో ఈ పదవికి నామినేట్ అయిన తొలి భారత సంతతి న్యాయవాదిగా సింఘాల్ ప్రత్యేకత సాధించారు.

** చైనాకు చెందిన ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అలీబాబా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు, కంపెనీ ఛైర్మన్ జాక్ మా పదవి నుంచి తప్పుకున్నారు. తన 55వ పుట్టినరోజున పదవి నుంచి వైదొలుగుతానని ఆయన ముందే ప్రకటించారు. ఛైర్మన్ పదవి వీడినా అలీబాబా పార్ట్‌నర్‌షిప్ గ్రూప్‌లో సభ్యుడిగా కొనసాగుతారు. వృత్తిరీత్యా ఆంగ్ల టీచర్ అయిన జాక్ మా 1999లో ఇ-కామర్స్ రంగంలోకి ప్రవేశించి, అలీబాబాను స్థాపించారు. ఈ సంస్థ అనతికాలంలోనే బిలియన్ డాలర్ల కంపెనీగా అవతరించింది. 2013లో సీఈఓ పదవి నుంచి ఆయన తప్పుకున్నారు. ప్రపంచ అపర కుబేరుల్లో ఒకరైన జాక్ మా సంపద ప్రస్తుతం 41.8 బిలియన్ డాలర్లు.

** ట్విటర్‌లో ప్రపంచంలోనే అత్యధిక మంది అనుసరించే మూడో నేతగా ప్రధాని మోదీ అవతరించారు. ప్రస్తుతం ఆయన ట్విటర్ హ్యాండిల్‌ను 4.9 కోట్లమంది అనుసరిస్తున్నారు. ట్విటర్‌లో ఎక్కువ మంది అనుసరించే నేతల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా (10.8 కోట్ల మంది) ప్రథమ స్థానంలో, ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (6.4 కోట్ల మంది) ద్వితీయ స్థానంలో ఉన్నారు.

** ముంబయిలో నిర్వహించిన మిస్ టీన్ ఇండియా వరల్డ్‌వైడ్-2019 పోటీల్లో విజయవాడకు చెందిన కోడె ఇషా టైటిల్ గెలుచుకుంది. ఈ పోటీలు సెప్టెంబరు 2 నుంచి 7 వరకు జరిగాయి. ఈ టైటిల్‌కి ముందు ఈషా మిస్ టీన్ ఇండియా యూఎస్‌ఏగా కూడా ఎంపికైంది.

** ఏడు సంవత్సరాల వ్యాకరణ అధ్యయనాన్ని నాలుగు సంవత్సరాలకే పూర్తి చేసి, పిన్న వయసులో ఈ ఘనత సాధించినవాడిగా నిలిచాడు 'ప్రియవృత దేవదత్త పాటిల్' (16). మహారాష్ట్రకు చెందిన ఈ ఘటికుడు తన తండ్రి దేవదత్త పాటిల్ విద్యనభ్యసించిన

తెనాలిలోని కంచి వేదాంత శాస్త్ర సభ ద్వారా లక్ష్య సాధన మొదలు పెట్టాడు. 14 సెమిస్టర్లతో ఏడేళ్ల సమయం పట్టే సంస్కృత వ్యాకరణ అధ్యయనాన్ని నాలుగేళ్లలోనే పూర్తి చేశాడు. అనంతరం కంచిలో నిర్వహించిన మహా పరీక్షలో విజయం సాధించాడు. ఈ మేరకు కంచి పీఠాధిపతి జగద్గురు విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా ప్రమాణ పత్రాన్ని అందుకున్నాడు.

** పాకిస్థాన్‌లో సింధ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన పుష్పా కొల్హి అనే హిందూ యువతి ఏఎస్సైగా ఎంపికైంది. పాకిస్థాన్‌లో ఈ కొలువు పొందిన తొలి హిందూ యువతిగా ఆమె రికార్డ్ సృష్టించింది.

** భారత సంతతి మహిళ షిరీన్ మ్యాథ్యూస్‌ను కాలిఫోర్నియాలోని సదరన్ డిస్ట్రిక్ట్ కోర్టులో ఆర్టికల్-3 జడ్జిగా నియమించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు.

# 8.వార్తల్లో ప్రదేశాలు

** 1947లో బాపూజీ కొంతకాలం బసచేసిన ఇంటిని మ్యూజియంగా అందుబాటులోకి తీసుకురానున్నారు. బెలియాఘాటా ప్రాంతంలోని ఈ ఇంట్లో బసచేసిన సమయంలో గాంధీజీ వాడిన వస్తువులన్నింటిని ప్రదర్శనకు ఉంచుతారు. ఇది అక్టోబరు 2 నుంచి ప్రారంభం కానుంది.

** ఇజ్రాయెల్‌లోని జాతీయ గ్రంథాలయం 80 ఏళ్ల కిందట రెండో ప్రపంచ యుద్ధం మొదలైనరోజు మహాత్మాగాంధీ రాసిన లేఖను తాజాగా ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. యూదులకు శాంతి శకం రావాలని ఆకాంక్షిస్తూ బాంబే జియోనిస్ట్ అసోసియేషన్ నాయకుడైన ఎ.ఇ. షోహెత్‌కు మహాత్ముడు ఈ లేఖ రాశారు.

** కర్ణాటకలోని తుమకూరు జిల్లా అతిపెద్ద సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రికార్డు సృష్టించనుంది. ఇక్కడ ఏటా సుమారు 300 ఎకరాల్లో కొత్తగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సౌర పథకం ప్రకారం 2022 నాటికి 20,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్ర విద్యుత్ సంస్థ కేఎస్‌పీడీఎల్ 2,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా పావగడ తాలూకాలో సౌర ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. నగల్మాదికె, హొబ్బళి, వల్లూరు, బాలసముద్ర, తిరుమణి, రాయచర్లు, క్యాతగణచర్ల గ్రామాల్లోని రైతుల నుంచి 13 వేల ఎకరాలను 25 ఏళ్ల కాలానికి లీజుకు తీసుకుంది. 11 వేల ఎకరాల్లో ఇప్పటికే సౌర ఫలకలను ఏర్పాటు చేసింది. నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ పార్క్‌గా ఇది పేరుగాంచనుంది. పావగడ ప్రాజెక్టును మొత్తం 8 సెక్టార్లుగా విభజించింది. ఒక్కో సెక్టార్ సామర్థ్యం 250 మెగావాట్లు. కర్ణాటక సౌర విద్యుత్ అభివృద్ధి సంస్థ (కేఎస్ పీడీసీఎల్), కర్ణాటక గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (కేఆర్ఐడీఎల్)ల ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు అమలవుతోంది.

** క్లౌడ్ బేస్డ్ ఇరిగేషన్ వ్యవస్థను ఉపయోగించి నీరు ఆదా చేసే ప్రక్రియను రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించింది. ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సాఫ్ట్‌వేర్ (ఐఐఎంఎస్) తో పని చేసే నీటిపారుదల వ్యవస్థను విమానాశ్రయంలోని 8.4 కి.మీ. ప్రధాన రహదారి పొడవునా జీఎంఆర్ ఏర్పాటు చేసింది. దీంతో 80 ఎకరాల్లో ఉన్న చెట్లు,

మొక్కలకు నీటిని అందించడంతోపాటు 35 శాతం వరకు నీరు ఆదా చేస్తున్నారు. దేశంలో ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ఇదే తొలిసారి.

** ది ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ విడుదల చేసిన అత్యంత నివాసయోగ్య సూచీ - 2019లో ఆస్ట్రియా రాజధాని వియన్నా వరుసగా రెండోసారి అగ్రస్థానం దక్కించుకుంది. దాదాపు ఏడేళ్లపాటు తొలిస్థానంలో ఉన్న మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) నగరాన్ని వెనక్కి నెట్టి 2018లో అగ్రస్థానానికి చేరిన వియన్నా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. సిడ్నీ, ఒసాకా తర్వాతి రెండుస్థానాల్లో నిలిచాయి. మొత్తం 140 నగరాల్లో ఈ సర్వే నిర్వహించారు. జీవన ప్రమాణాల స్థాయి, నేరాల నమోదు, ప్రయాణ, మౌలిక వసతులు, విద్య, వైద్యంతోపాటు రాజకీయ, ఆర్థిక స్థిరత్వం లాంటి అంశాల ఆధారంగా సర్వే జరిగింది. తొలిసారి పర్యావరణ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ప్రాంతాలవారీగా పశ్చిమ ఐరోపా, దక్షిణ అమెరికాలు నివాసానికి అనువైన ప్రాంతాలుగా తేల్చారు. తొలి 20 నగరాల్లో 8 ఐరోపా దేశాల్లోనే ఉన్నాయి. ప్రముఖ నగరం పారిస్ 8 స్థానాలు దిగజారి, 25వ స్థానంలో నిలిచింది. లండన్, న్యూయార్క్ 48వ, 58వ స్థానాల్లో ఉండగా, సిరియా రాజధాని డమస్కస్ చివరి స్థానంలో నిలిచింది. కరాచీ (పాకిస్థాన్) 137వ స్థానంలో, ఢాకా (బంగ్లాదేశ్) 139వ స్థానంలో ఉన్నాయి. గత ఏడాది ఈ జాబితాలో 112వ స్థానంలో నిలిచిన దిల్లీ ఈసారి 118 స్థానానికి చేరింది. ముంబయి 119వ స్థానంలో నిలిచింది (కిందటేడాది 117). దీంతో అత్యంత నివాసయోగ్య సూచీలో తొలి 100 నగరాల్లో ఒక్క భారతీయ నగరమూ చోటు పొందలేకపోయింది.

# ౨. సదస్సులు - సమావేశాలు

** సింగపూర్‌లో నిర్వహించిన ఇండియా-సింగపూర్ ది నెక్స్ట్ ఫేజ్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. 2034 నాటికి 850 బిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా రూపొందేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

** ఎడారీకరణను ఎదుర్కోవడానికి ఐక్యరాజ్యసమితి (ఐరాస) ఆధ్వర్యంలో కుదిరిన ఒప్పందం (యూఎన్‌సీసీడీ)పై దిల్లీలో నిర్వహిస్తున్న 14వ సదస్సు (కాప్)లో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'నేలపై పెట్టుబడి, అవకాశాలను అందిపుచ్చుకోవడం' అనే అంశంపై ప్రసంగించారు. భారత్‌లో నిస్సార భూముల పునరుజ్జీవానికి పెట్టుకున్న లక్ష్యాన్ని 2.1 కోట్ల హెక్టార్లనుంచి 2.6 కోట్ల హెక్టార్లకు పెంచుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సదస్సు సెప్టెంబరు 13 వరకు జరగనుంది. 200 దేశాల నుంచి 70 మంది పర్యావరణ మంత్రులు, 8వేల మందికిపైగా ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. 'కాప్' అధ్యక్ష హోదాను భారత్ రెండేళ్లపాటు స్వీకరించింది.

# 10.క్రీడలు

** మాలెలో జరిగిన మాల్దీవ్స్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నీలో పురుషుల సింగిల్స్ ఫైనల్లో రన్నరప్‌గా నిలిచిన సిరిల్ వర్మ రజతం సాధించాడు.

** దిల్లీలో బంగ్లాదేశ్‌తో జరిగిన ఫైనల్లో భారత్ అండర్-18 జట్టు శాఫ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆగస్టులో భారత్ అండర్-15 జట్టు బంగ్లాదేశ్‌ని ఓడించి శాఫ్ టైటిల్ గెలుచుకుంది.

** రష్యాలోని సోచిలో సెప్టెంబరు 29న జరిగిన ఫార్ములావన్‌లో లూయిస్ హామిల్టన్ (మెర్సిడెజ్) రష్యా గ్రాండ్ ప్రిని దక్కించుకున్నాడు.

** ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 50 కి.మీ. నడకలో జపాన్ అథ్లెట్ యుసికె సుజుకి తన దేశానికి తొలి స్వర్ణం అందించాడు. అతడు ఈ రేసును 4 గంటల 4 నిమిషాల 20 సెకన్లలో పూర్తి చేసి, అగ్రస్థానంలో నిలిచాడు. ఇదే రేసులో రజతం గెలిచిన జావో వెరా (పోర్చుగల్, 43 ఏళ్లు) ప్రపంచ అథ్లెటిక్స్‌లో పతకం గెలిచిన పెద్ద వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు.

** ఖతార్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 100 మీ. పరుగులో అమెరికాకు చెందిన క్రిస్టియన్ కోల్‌మన్ విజేతగా నిలిచి, స్వర్ణం సాధించాడు. అమెరికాకే చెందిన గాట్లిన్ రజతం, ఆండ్రి డిగాస్ (కెనడా) కాంస్యం గెలుచుకున్నారు.

** షట్లర్ సాయి ప్రణీత్, బాక్సర్ నిఖత్ జరీన్ టార్గెట్ ఒలింపిక్ పోడియం (టాప్) పథకంలో చోటు సాధించారు. వీరితోపాటు దిగ్గజ బాక్సర్ మేరీకోమ్, షూటర్ యశస్విని సింగ్ సహా మొత్తం 12మంది క్రీడాకారులను టాప్ పథకంలో చేరుస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది.

** సెప్టెంబరు 27 నుంచి దోహాలో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 100 మీ. పరుగులో భారత అగ్రశ్రేణి స్ప్రింటర్ ద్యుతిచంద్ పాల్గొననుంది. ఈ మేరకు అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య (ఐఏఏఎఫ్) ఆమెకు ఆహ్వానం పంపింది.

** రేడియోలో క్రికెట్ కామెంట్రీ వినిపించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), ఆలిండియా రేడియో (ఏఐఆర్)తో రెండేళ్ల కాలానికి ఒప్పందం కుదుర్చుకుంది. అంతర్జాతీయ మ్యాచ్‌లతోపాటు దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లపై లైవ్ కామెంట్రీ ప్రసారం చేస్తారు. సెప్టెంబరు 15న దక్షిణాఫ్రికాతో జరిగే తొలి వన్డేతో ఈ కామెంట్రీ మొదలుకానుంది.

** పశ్చిమాసియా యూత్ జూనియర్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-12 విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చిలుకూరి సాయి వర్షిత్ స్వర్ణం గెలుచుకున్నాడు. దిల్లీలో జరిగిన ఈ టోర్నీలో అగ్రస్థానంలో నిలిచి ఫిడే మాస్టర్ (ఎఫ్‌ఎం) టైటిల్‌నూ దక్కించుకున్నాడు.

** రష్యాలోని వ్లాదివొస్తోక్‌లో జరుగుతున్న ఆసియా పసిఫిక్ యూత్ క్రీడల చెస్‌లో బాలుర విభాగంలో హైదరాబాద్‌కు చెందిన కుశాగ్ర మోహన్ స్వర్ణం సాధించాడు. ఈ టోర్నీలో చెస్‌తోపాటు జూడో, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో పాల్గొన్న భారత క్రీడాకారులు మొత్తం 16 స్వర్ణాలు దక్కించుకున్నారు.

** యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ గెలుచుకున్నాడు. స్పెయిన్‌కు చెందిన నాదల్ ఫైనల్లో రష్యన్ ఆటగాడు డానియల్ మెద్వెదేవ్‌ను ఓడించాడు. నాదల్ తన కెరియర్‌లో 19వ గ్రాండ్‌స్లామ్‌ను అందుకున్నాడు. పురుషుల సింగిల్స్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత రోజర్ ఫెదరర్ (20) రికార్డుకు నాదల్ ఒక్క టైటిల్ దూరంలో ఉన్నాడు.

** యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కెనడాకు చెందిన 19 ఏళ్ల బియాంకా వానెస్సా ఆండ్రిస్కూ దక్కించుకుంది. ఫైనల్లో ఆమె సెరెనా విలియమ్స్‌ను ఓడించింది. గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలిచిన తొలి కెనడా క్రీడాకారిణిగా నిలిచిన ఆండ్రిస్కూ కెరియర్‌లో యూఎస్ ఓపెన్ నాలుగో గ్రాండ్‌స్లామ్ టోర్నీ. అత్యంత వేగంగా గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన మోనికా సెలెస్ రికార్డును ఆమె సమం చేసింది. సెలెస్ తన నాలుగో మేజర్ టోర్నీలో, 1990లో ఫ్రెంచ్ ఓపెన్ గెలిచింది. గతేడాది సింగిల్స్‌లో ఆండ్రిస్కూ ర్యాంక్ 208. ప్రతిష్ఠాత్మక రోజర్స్ కప్ గెలుచుకున్న ఆమె ఇండియన్ వెల్స్ టోర్నీలో వీనస్, వోజ్నియాకి, కెర్బర్ లాంటి ప్రముఖ క్రీడాకారిణులను ఓడించి, ర్యాంకింగ్స్‌లో 15వ స్థానానికి చేరుకుంది (తాజా విజయంతో ఆమె అయిదో స్థానానికి చేరనుంది).

» విజేత ఆండ్రిస్కూకి రూ.27.58 కోట్లు, రన్నరప్ సెరెనాకు రూ.13.61 కోట్ల ప్రైజ్‌మనీ లభించింది.

» స్వెత్లానా కుజ్‌నెత్సోవా (2004 - యూఎస్ ఓపెన్) తర్వాత ఒక గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచిన అతి పిన్న వయస్కురాలిగా ఆండ్రిస్కూ రికార్డు నెలకొల్పింది.

» 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో ఆల్‌టైమ్ గ్రేట్ మార్గరెట్ కోర్ట్ సరసన నిలవాలని కోరుకున్న అమెరికా దిగ్గజ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్‌కు నిరాశ మిగిలింది. 2017 ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచాక గ్రాండ్‌స్లామ్ ఫైనల్లో ఓడిపోవడం సెరెనాకు ఇది వరుసగా నాలుగోసారి.

** ఇటలీలోని మోంజాలో జరిగిన ఇటలీ గ్రాండ్ ప్రిలో చార్లెస్ లెక్‌లెర్క్ (ఫెరారీ) టైటిల్ గెలుచుకున్నాడు. తాజా విజయంతో ఫెరారీ జట్టుకి సొంతగడ్డపై తొమ్మిదేళ్ల తర్వాత టైటిల్ దక్కింది.

** శ్రీలంక క్రికెటర్ లసిత్ మలింగ అంతర్జాతీయ టీ20ల్లో తొలి 100 వికెట్ల వీరుడిగా రికార్డు సృష్టించాడు. అతడు మొత్తం 104 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంకలోని కాండీలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టీ20లో వరుస బంతుల్లో నలుగురిని ఔట్ చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మలింగ 5 హ్యాట్రిక్‌లు సాధించాడు. మరే బౌలర్ ఇన్నిసార్లు ఈ ఘనత సాధించలేదు.

** మంగోలియాలోని ఉలాన్ బాతర్‌లో జరుగుతున్న ఆసియా జూనియర్ క్యాడెట్ టేబుల్ టెన్నిస్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాలుర జట్టు రజతం గెలుచుకుంది. దీంతో భారత్ నవంబరులో థాయ్‌లాండ్‌లో జరిగే ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్స్‌కు అర్హత సాధించింది.

** బ్రెజిల్‌లోని రియోడిజనీరోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో మిక్స్‌డ్ 10 మీ. ఎయిర్‌పిస్టల్ విభాగంలో మను బాకర్ - సౌరభ్ చౌదరి జంట స్వర్ణం గెలిచింది. ఇదే విభాగంలో యశస్విని దేశ్వాల్, అభిషేక్ వర్మ జోడీ రజతం సాధించారు. భారత్ మొత్తం అయిదు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలతో టోర్నీలో అగ్రస్థానం సాధించింది. ఏ ఇతర దేశానికీ ఒకటి కంటే ఎక్కువ స్వర్ణ పతకాలు లభించలేదు.

** ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఏడాదిగా అగ్రస్థానంలో ఉన్న భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ తాజాగా దాన్ని కోల్పోయాడు. ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ (904 పాయింట్లు) తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. 2015 నుంచి స్మిత్ టాప్‌లో ఉండగా, 2018 ఆగస్టులో ఏడాది నిషేధానికి గురయ్యాడు. దీంతో కోహ్లీ ఆ స్థానాన్ని భర్తీ చేశాడు. యాషెస్‌తో తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లో పాల్గొంటున్న స్మిత్ ప్రస్తుతం 1 పాయింట్ తేడాతో అగ్రస్థానాన్ని సాధించాడు.

** మహిళా క్రికెటర్ మిథాలీరాజ్ (36) టీ20లకు వీడ్కోలు పలికింది. 2021 వన్డే ప్రపంచకప్‌పై పూర్తి స్థాయిలో దృష్టి సారించడానికి టీ20లకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు ఆమె ప్రకటించింది. 2006లో ఇంగ్లండ్‌పై మిథాలీ తన తొలి టీ20 మ్యాచ్ ఆడింది. 89 మ్యాచ్‌లు ఆడిన ఆమె 37.52 సగటుతో 2364 పరుగులు చేసింది. అత్యుత్తమ స్కోరు 97, నాటౌట్. టీ20ల్లో భారత్ తరపున అత్యధిక పరుగుల రికార్డు మిథాలీదే. పొట్టి క్రికెట్‌లో 2 వేల పరుగుల మైలురాయి చేరుకున్న భారత క్రీడాకారిణి కూడా ఆమే. ఈ ఏడాది మార్చిలో గువాహటిలో ఇంగ్లండ్‌తో ఆడిందే మిథాలీ చివరి టీ20 మ్యాచ్.

** వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌ను భారత జట్టు 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. టీ20 సిరీస్‌ను 3-0తో, వన్డే సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకున్న కోహ్లీ సేన రెండో టెస్ట్‌లో 257 పరుగుల తేడాతో విండీస్‌ను ఓడించింది. కెప్టెన్‌గా కోహ్లీకిది 28వ టెస్ట్ విజయం. దీంతో అతడు మహేంద్రసింగ్ ధోనీని అధిగమించి, అత్యంత విజయవంతమైన భారత టెస్ట్ కెప్టెన్‌గా నిలిచాడు. సారథిగా కోహ్లీ 48 టెస్టుల్లో 28 నెగ్గగా, ధోని 60 టెస్టుల్లో 27 గెలిచాడు. విజయవంతమైన భారత కెప్టెన్ల జాబితాలో గంగూలీ (21)

మూడోస్థానంలో, అజహరుద్దీన్ (14) నాలుగోస్థానంలో ఉన్నారు. దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ గ్రేమ్ స్మిత్ (53 విజయాలు) ప్రపంచకప్ క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన సారథి. 48 విజయాలతో రికీ పాంటింగ్ రెండోస్థానంలో ఉన్నాడు.

** బ్రెజిల్‌లోని రియోడిజనీరోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ విభాగంలో అపూర్వి చండేలా - దీపక్ కుమార్ జోడీ స్వర్ణ పతకం గెలుచుకుంది. చైనాకు చెందిన కియాన్ యాంగ్ - హోనన్ యు జంటను ఓడించి వీరు పసిడి గెలుచుకున్నారు. మన దేశానికే చెందిన మరో జోడీ అంజుమ్ మౌద్గిల్ - దివ్యాన్ష్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ విభాగంలో కాంస్యం దక్కించుకున్నారు.

** ఆసియా క్రీడల స్వర్ణ విజేత జిన్సన్ జాన్సన్ బెర్లిన్‌లో జరిగిన ఐఎస్‌టీఏఎఫ్ ఈవెంట్‌లో రజతం సాధించాడు. 1500 మీటర్ల పరుగులో సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. 3 నిమిషాల 35.24 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తి చేశాడు. ఈ క్రమంలో అతడు తన పేరిటే ఉన్న జాతీయ రికార్డును (3: 37.62) అధిగమించాడు. తాజా ప్రదర్శనతో దోహాలో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌కు అర్హత సాధించాడు.

** స్పెయిన్‌లో జరిగిన సాంట్స్ అంతర్జాతీయ చెస్ ఓపెన్ టోర్నీలో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ హర్ష భరత్‌కోటి ఛాంపియన్‌గా నిలిచాడు.

** బ్రెజిల్‌లోని రియోడిజనీరోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ షూటింగ్‌లో భారత యువ షూటర్ యశస్వినిసింగ్ పసిడి పతకం సాధించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకం గెలుచుకుని, టోక్యో ఒలింపిక్స్‌లో బెర్త్ సంపాదించింది.

** కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వరుసగా మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించాడు. హర్భజన్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్ తర్వాత భారత్ తరపున టెస్టుల్లో హ్యాట్రిక్ దక్కించుకున్న బౌలర్ బుమ్రానే. ఇన్నింగ్స్ 9వ ఓవర్లో 2, 3, 4 బంతులకు వరుసగా డారెన్ బ్రావో (4), షమర్ బ్రూక్స్ (0), రోస్టన్ చేజ్ (0)లను పెవిలియన్‌కు పంపించాడు.

# 11.మరణాలు

** ఐటీడీఏ, పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారి బీఎన్ యుగంధర్ (82) హైదరాబాద్‌లో మరణించారు. ఆయన మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల తండ్రి. వాటర్‌షెడ్ కార్యక్రమం, కరవు నివారణ పథకం, జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచారహక్కు చట్టం.. ఇలా అనేక కీలకమైన చట్టాలు, విధానాల రూపకల్పనలో యుగంధర్ పాత్ర ప్రత్యేకమైంది. పి.వి.నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు యుగంధర్ ఆయనకు కార్యదర్శిగా పని చేశారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన యుగంధర్ 1962లో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. పదవీ విరమణ చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) ఏర్పాటులో కీలకపాత్ర పోషించి, ఉపాధ్యక్షుడిగా పని చేశారు. 2004లో కేంద్రంలో ఏర్పడిన యూపీయే ప్రభుత్వంలో ప్రణాళికా సంఘం సభ్యుడిగా పని చేశారు.

** అమెరికాలో పౌరహక్కుల ఉద్యమ నిర్మాణంలో ముఖ్య భూమిక వహించిన జువానిటా అబెనాతి (88) అట్లాంటాలో మరణించారు. ప్రజారవాణాలో జాతి వివక్షను నిరసిస్తూ 1955లో జరిగిన 'మాంట్‌గొమరీ బస్ బాయ్‌కాట్' పోరు వ్యూహరచనలో ఆమెది ముఖ్యపాత్ర. ఆమె మార్టిన్ లూథర్ కింగ్‌తో కలసి జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.

** ప్రముఖ న్యాయవాది, కేంద్ర మాజీ మంత్రి రాంజెఠ్మలానీ (95) దిల్లీలో మరణించారు. 1923 సెప్టెంబరు 14న అవిభక్త భారత్‌లోని సింధ్ ప్రావిన్స్‌లోని శికార్‌పుర్‌లో జెఠ్మలానీ జన్మించారు. 1977లో జనతాపార్టీ తరఫున, 1980లో భాజపా టికెట్‌పై ముంబయి నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. వాజ్‌పేయీ ప్రభుత్వంలో కేంద్ర న్యాయశాఖ, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. జెఠ్మలానీ అప్పట్లో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హత్య కేసుల్లో నిందితుల తరఫున వాదించడం వివాదాస్పదమైంది.

** జింబాబ్వే మాజీ అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే (95) అనారోగ్యం కారణంగా సింగపూర్‌లో మరణించారు. ఆఫ్రికాలో అత్యంత శక్తిమంతమైన నేతల్లో ఒకరుగా పేరుగాంచిన ముగాబే సుదీర్ఘకాలం పాటు జింబాబ్వే అధ్యక్షుడిగా పని చేశారు. 2017 నవంబరులో సైనిక తిరుగుబాటు కారణంగా పదవి నుంచి తప్పుకున్నారు. 1980 కి ముందు రొడేషియా పేరిట బ్రిటన్‌కు వలస రాజ్యంగా జింబాబ్వే ఉండేది. అప్పటి ప్రధాని అయాన్ స్మిత్ మైనారిటీ పాలనకు వ్యతిరేకంగా 1960ల నుంచి ముగాబే గెరిల్లా విముక్తి పోరాటాన్ని నిర్వహించారు. జింబాబ్వేకి స్వాతంత్ర్యం వచ్చాక కొంతకాలం ప్రధానిగా పని చేశారు. 1987 నుంచి 2017 వరకు అధ్యక్షుడిగా వ్యవహరించారు.

# 12.సైన్స్ అండ్ టెక్నాలజీ

** ప్రముఖ సంగీత కళాకారుడు, పద్మవిభూషణ్ పండిత్ జస్ రాజ్‌కు అరుదైన గౌరవం దక్కింది. గురుడు - అంగారక గ్రహం మధ్య 2006 నవంబరు 11న గుర్తించిన 2006 వీపీ32 అనే బుల్లి గ్రహానికి అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య (ఐఏయూ) ఆయన పేరు పెట్టింది. ఈ ఘనత దక్కించుకున్న తొలి భారతీయుడు జస్‌రాజ్.

** స్విట్జర్లాండ్‌లోని స్విస్ ఫెడరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకుల బృందం అచ్చం మానవ చర్మం తరహాలోనే స్పర్శ జ్ఞానాన్ని కలిగి ఉన్న కృత్రిమ చర్మాన్ని సిలికాన్, ఎలక్ట్రోడ్‌లతో అభివృద్ధి చేసింది. వాస్తవ పరిమాణానికి నాలుగు రెట్ల వరకు సాగదీసినా ఈ కృత్రిమ చర్మం దెబ్బతినదని శాస్త్రవేత్తలు తెలిపారు.

** స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు సంబంధించిన నౌకాదళ వెర్షన్ కీలక పరీక్ష పూర్తి చేసుకుంది. 'అరెస్టెడ్ ల్యాండింగ్' అనే ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం ద్వారా విమాన వాహక నౌకపై క్షేమంగా దిగే సామర్థ్యాన్ని ప్రదర్శించింది. దీంతో ఇలాంటి యుద్ధవిమానాన్ని రూపొందించే సత్తా కలిగిన అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది. ఈ ప్రయోగం గోవా తీరంలో జరిగింది. వేగంగా కిందకి దిగిన ఈ యుద్ధవిమానం తన కింది భాగంలో ఉన్న కొక్కేన్ని ప్రయోగ వేదికపై అమర్చిన తీగను విజయవంతంగా తగులుకొని స్వల్ప దూరంలోనే ఆగిపోయింది. దీంతో నౌకాదళంలోని విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై తొలిసారిగా ఇది దిగడానికి మార్గం సుగమమైంది.

** విశాఖపట్నంలో శ్రీలంక, భారత్ నౌకా దళాల సంయుక్త విన్యాసాలు (స్లినెక్స్-19) విజయవంతంగా ముగిశాయి. తూర్పు నౌకాదళం నుంచి ఐఎన్ఎస్ ఖుక్రి, ఐఎన్ఎస్ సుమేధ, శ్రీలంక తరఫున సింధురాల, సురనిమిల ఈ విన్యాసాల్లో పాల్గొన్నాయి.

** ఒక నవజాత కృష్ణబిలం నుంచి వెలువడిన గురుత్వాకర్షణ తరంగాలను తొలిసారిగా గుర్తించడంతోపాటు జేగంట శబ్దాన్ని పోలిన ఆ తరంగాల్లోని స్వర స్థాయులను శాస్త్రవేత్తలు నమోదు చేశారు. వాటి ఆధారంగా ఆ కృష్ణబిల ద్రవ్యరాశి, భ్రమణాన్ని లెక్కకట్టగలిగారు. దీంతో విఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టైన్ ప్రతిపాదించిన సూత్రాన్ని ధ్రువీకరించినట్లయింది. కృష్ణబిలాల్లోని ద్రవ్యరాశి, భ్రమణం, విద్యుదావేశం అనే మూడు లక్షణాలను మాత్రమే పరిశీలించడం సాధ్యం. మిగతా లక్షణాలను ఆ కృష్ణబిలమే స్వాహా చేస్తుంది. అందువల్ల వాటి ఆచూకీ దొరకదు. అందుకే ద్రవ్యరాశి, భ్రమణం ఆధారంగానే కృష్ణబిలం తీరుతెన్నులను విశ్లేషిస్తుంటారు. ఇప్పుడు ఆ ద్రవ్యరాశి, భ్రమణాన్ని గురుత్వాకర్షణ తరంగాల స్వర పోకడల ఆధారంగా లెక్కించారు. నిర్దిష్ట

ద్రవ్యరాశి కలిగిన కృష్ణబిలం మాత్రమే ఒక విధమైన ఆరోహణ, అవరోహణ కలిగిన 'స్వరాల'ను వెలువరిస్తుందని ఐన్‌స్టైన్ సాపేక్ష సిద్ధాంతం చెబుతోంది. తాజాగా అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ)కి చెందిన శాస్త్రవేత్తలు ఆ స్వర పోకడల ఆధారంగా కృష్ణబిలం ద్రవ్యరాశి, భ్రమణాన్ని లెక్కించారు. సదరు కృష్ణబిలానికి సంబంధించి గతంలో సేకరించిన లెక్కలతో అవి సరిపోలాయి.

** భూగోళాన్ని పోలిన మరో గ్రహంపై నీటి జాడ ఉన్నట్టు లండన్ విశ్వవిద్యాలయ ఖగోళ శాస్త్రవేత్తలు తొలిసారిగా గుర్తించారు. అక్కడ జీవుల మనుగడకు అనుకూలమైన ఉష్ణోగ్రతలు ఉన్నట్టు అంచనాకు వచ్చారు. ఈ గ్రహం మన సౌర వ్యవస్థకు ఆవల, భూమికి 110 కాంతి సంవత్సరాల దూరాన ఉంది. భూమి కంటే 2.5 రెట్లు పెద్దదైన కె2-18బి అనే ఈ గ్రహంపై మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని, ఒక చిన్న నక్షత్రం చుట్టూ అది తిరుగుతోందని శాస్త్రవేత్తలు తెలిపారు. అక్కడి వాతావరణంలో నీటి ఆవిరితో పాటు హైడ్రోజన్, హీలియం ఉన్నట్లు వివరించారు. కె2-18బి జీవనయోగ్య గ్రహం కాకపోవచ్చని మరికొందరు పరిశోధకులు భావిస్తున్నారు. భూమిని పోలిన గ్రహాలు విశ్వంలో మరెన్నో ఉన్నట్టు ఇప్పటికే శాస్త్రవేత్తలు తేల్చినా, మరో గ్రహంపై నీటి జాడ, జీవన యోగ్య పరిస్థితులు ఉన్నట్టు గుర్తించడం మాత్రం ఇదే తొలిసారి.

** డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) రూపొందించిన మూడోతరం యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ ప్రయోగం విజయవంతమైంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఉన్న మిస్సైల్ టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు నిర్వహించిన ప్రయోగంలో మ్యాన్ పోర్టబుల్ యాంటీగైడెడ్ మిస్సైల్ (ఎంపీఏటీజీఎం) ద్వారా ఒక లైవ్ ట్యాంకర్‌ను ధ్వంసం చేశారు. ఎంపీఏటీజీఎం 2.5 కి.మీ. పరిధిలో ఎలాంటి ట్యాంకర్‌నైనా నాశనం చేయగలదు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో డీఆర్‌డీఓ రూపొందించిన ఈ మిస్సైళ్లను 2021 నాటికి సైన్యానికి అందజేస్తారు.

** చంద్రయాన్-2 లోని విక్రమ్ ల్యాండర్‌ను చంద్రుడి ఉపరితలంపై గుర్తించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ కె.శివన్ తెలిపారు. దీంతో చందమామపైకి చేరిన నాలుగో దేశంగా, దక్షిణ ధ్రువాన్ని అందుకున్న తొలి దేశంగా భారత్ ఘనత సాధించినట్లయ్యింది. చంద్రుడి కక్ష్యలో తిరుగుతున్న ఆర్బిటర్ విక్రమ్ ల్యాండర్ ఆచూకీని గుర్తించి, థర్మల్ ఇమేజ్ తీసినట్లు శివన్ వెల్లడించారు. ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని మృదువుగా కాక గట్టిగా ఢీకొందని భావిస్తున్నారు. ప్రజ్ఞాన్ రోవర్ ల్యాండర్‌లోనే ఉండిపోయింది.

** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-2లోని విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై కాలు మోపాల్సిన చివరి క్షణాల్లో సాంకేతిక లోపం తలెత్తింది. విక్రమ్ నుంచి సంకేతాలు నిలిచిపోయాయి. జులై 22న నింగిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్-2కి సంబంధించి అన్ని దశలను శాస్త్రవేత్తలు సజావుగా పూర్తి చేశారు. చివరి దశ అయిన సాఫ్ట్ ల్యాండింగ్ కోసం బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్ (ఇస్‌ట్రాక్) లోని మిషన్ కంట్రోల్ కాంప్లెక్స్ (మాక్స్)లో సెప్టెంబరు 6 సాయంత్రం నుంచి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ల్యాండింగ్ ప్రారంభించిన 15 నిమిషాల్లోనూ 14 నిమిషాలు అంతా సజావుగానే సాగింది. విక్రమ్ ల్యాండర్ చంద్రుడి ఉపరితలానికి 2.1 కి.మీ. దూరంలో ఉండగా సంకేతాలు నిలిచిపోయాయి.

** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్-2లోని విక్రమ్ ల్యాండర్ సెప్టెంబరు 6న అర్ధరాత్రి తర్వాత జాబిల్లి ఉపరితలంపై అడుగుపెట్టనుంది. జులై 22న శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రయాన్-2ని ప్రయోగించారు. తొలుత భూ కక్ష్యలోకి చేరి, క్రమంగా కక్ష్యను పెంచుకుని చంద్రుడికి చేరువైంది.

** 2050 నాటికి భారత్‌తోపాటు మరికొన్ని దేశాల్లో అరటి పంట పూర్తిగా అదృశ్యమయ్యే ప్రమాదం ఉందని బ్రిటన్‌లోని ఎక్స్‌టర్ యూనివర్సిటీ పరిశోధకులు వెల్లడించారు. వాతావరణ మార్పులు భారత్‌లో అరటి ఉత్పత్తి క్షీణతకు దారి తీయవచ్చని వారు తాజా అధ్యయనంలో గుర్తించారు. ప్రపంచానికి 86 శాతం అరటిని అందిస్తున్న 27 దేశాల్లో వారు ఈ అధ్యయనం నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా అధికంగా అరటి సాగు చేస్తున్న భారత్, బ్రెజిల్‌తోపాటు మరో 8 దేశాల్లో వాతావరణ మార్పుల కారణంగా ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని పరిశోధకులు తెలిపారు. ఇదే స్థాయిలో కొనసాగితే మరో 30 ఏళ్లలో అరటిపంట పూర్తిగా మాయమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్-2 వ్యోమనౌకలోని ఆర్బిటర్ నుంచి 'విక్రమ్' ల్యాండర్ విజయవంతంగా విడిపోయింది.